

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

02 అక్టోబర్ 2025 పేజీలు : 08


- ఏ రాష్ట్రంతో పోల్చిచూసినా.. అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్
- జీఎస్టీ సంస్కరణలతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనాలు
- ప్రతి కుటుంబానికి తగ్గిన ఖర్చు అవినీతిలో మునిగితేలిన అక్రమార్కులు కారుకూతలతో కాలక్షేపమా !
- సర్వేపల్లిలో చేసిన దోపిడీపై రాయాలంటే ఒక పుస్తకం కూడా సరిపోదు
- 204 రోజులు కనిపించకుండాపోయిన వ్యక్తి కూడా మా గురించి మాట్లాడటమా..!
- పింఛన్ల పంపిణీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



# దేశంలోనే ఏపీ నెంబర్ 1

వెంకటాచలం, మేజర్‌న్యూస్ :

వెంకటాచలం మండలం ఎర్రగుంట, ఇడిమేపల్లి, తోటపల్లి గూడూరు మండలంలోని సౌత్ ఆములూరులో ఎమ్మెల్సీ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛన్లు అందించడం దేశంలోనే ఒక చరిత్ర అన్నారు. తెలంగాణంలో రూ.2016, మహారాష్ట్రలో రూ,1000. కర్ణాటకలో రూ.600 మాత్రమే పింఛన్ అందిస్తున్నారని, ఈ రాష్ట్రాలన్నీ ఏ రకంగా చూసినా ఏపీ కన్నా ఆర్థి కంగా బలమైనవేనన్నారు. ఐటీ, ఆర్థిక రాజధానులను కలిగిన రాష్ట్రాలు కూడా ఏపీ కంటే చాలా తక్కువ పింఛన్ ఇస్తున్నాయన్నారు. పింఛన్ల కోసం ఏపీ ఏడాదికి రూ.32143 కోట్లు ఖర్చుపెడుతుండగా, తెలంగాణ రూ.8179 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. 11.23 కోట్ల జనాభా కలిగిన మహారాష్ట్ర పింఛన్ల కోసం ఏడాదికి 3841 కోట్లు ఖర్చు పెడుతోందని, మన రాష్ట్రంలో 4.93 కోట్ల జనాభాకు 32143 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. మహారాష్ట్ర కంటే ఏపీ 9 రెట్లు ఎక్కువ పేదల పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నామన్నారు. పేదల -మిగతా 2లో











## శ్రీవారి రథోత్సవ సేవలో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

### టీటీడీ ఛైర్మన్, ఈవోతో కలిసి స్వామివారి రథాన్ని లాగిన ఎమ్మెల్యే



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో 8వ రోజైన బుధవారం ఉదయం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. ఉభయదేవేరులతో ఆశీసులైన శ్రీమలయప్ప స్వామివారి రథోత్సవంలో -మిగతా 2లో



## ఒకవైపు పెన్షన్లు పంపిణీ

## మరోవైపు యోగక్షేమాలు తెలుసుకున్న కలెక్టర్

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :



ప్రతినెలా ఒకటో తేదీన పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా బుధవారం పంపిణీ చేశారు. నెల్లూరు నగరంలోని మూలాపేట ఈఎస్ఆర్ఎం స్కూల్ సమీపంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. గతంలో ఎలక్ట్రిషన్‌గా పనిచేసి మూడు సంవత్సరాలుగా మంచానికే పరిమితమైన పక్షవాతం రోగి సిరివెళ్ల శ్రీనివాస్(62)కు రూ.15 వేలు, ఒంటరి మహిళ శారద(55)కు రూ.4వేలు పింఛన్లను పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ యొక్క మెడికల్ రిపోర్ట్‌లను స్వయంగా పరిశీలించారు. అవసరమైతే -మిగతా 2లో

## ఉపాధ్యాయ నియామకాలతో..

# మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

- గత వైసీపీ కాలంలో ఒక్క ఉపాధ్యాయ నియామకం జరగలేదు
- 1994 నుంచి 2025 వరకు 14 డీఎస్సీల ద్వారా 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబుదే
- పవిత్ర ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని కాపాడండి
- ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడమే కాక, ఉపాధ్యాయ నియామకాలు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన చంద్రబాబుకు ధన్యవాదాలు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టగానే మెగా తొలి సంతకం చేసి చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గంలో డీఎస్సీ నియామకాల ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన 66 మందిని టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ గారితో కలిసి ఆమె ఘనంగా సన్మానించారు. కోవూరు ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 15 వేల 941 మంది ఉపాధ్యాయులుగా ఎంపికైతే కోవూరు నియోజకవర్గం నుంచి 66 మంది కొత్తగా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారన్నారు. కేవలం 150 రోజులలోనే డీఎస్సీ ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేలా చొరవ చూపిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారిని అభినందించారు. 1994 నుంచి 2025 వరకు గత 31 సంవత్సరాల్లో 14 డీఎస్సీలను ప్రకటించడం ద్వారా 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత తెలుగుదేశం, కూటమి ప్రభుత్వాలకే దక్కుతుందన్నారు. అయిదేళ్ల పాలనలో గత ప్రభుత్వం ఒక్క టీచర్ పోస్టును కూడా భర్తీ చేయలేదన్నారు. డీఎస్సీపై చిత్తశుద్ధితో ఉన్న మంత్రి లోకేష్ అధికారులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూ విజయవంతంగా ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయ్యేలా చేశారన్నారు. కార్పొరేట్ విద్యా రంగంతో పోటీ పడేలా ప్రభుత్వ విద్యా రంగాన్ని తీర్చిదిద్దాలన్న ఏకైక లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారు. విద్యా వ్యవస్థలో నాణ్యతా ప్రమాణాలు పెంచుతూనే వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా గౌరవ ప్రదమైన వృత్తి అని, అందుకే పెద్దలు "గురు బ్రహ్మ, గురు విష్ణు.. గురు దేవో మహేశ్వరహ.. గురు సాక్షాత్ పరబ్రహ్మ" అంటూ గురువును బ్రహ్మతో పోల్చారన్నారు. కేవలం పాఠ్య పుస్తకాల్లోని పాఠాలే కాకుండా విద్యార్థులకు విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన చేసి 'గురువు' అన్న పవిత్ర పదానికి సార్ధకత చేకూర్చాలని సూచించారు. ఒక విద్యార్థి ప్రయోజకుడై ఎదగడానికి ప్రేరణగా నిలిచేది గురువులేనన్నారు. ఈ సందర్భంగా డీఎస్సీ నియామకాల ద్వారా కొత్తగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారిని అభినందించారు. కార్యక్రమంలో కోవూరు ఎంపీడీఓ శ్రీహరి, ఎంఈఓ శ్రీహరి, తెలుగుదేశం జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ యాకసిరి విజయ, ఎంపీపీ తుమ్మల పార్వతి, టిడిపి నాయకులు ఇంత మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు : ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిలిచే విజయదశమి పర్వదినం ప్రజలందరికీ శుభాలు కలిగించాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు. నెల్లూరు జిల్లా ప్రజలందరికీ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి పండుగ అంటేనే అసత్యం మీద సత్యం, ఆధర్మం మీద ధర్మం, అజ్ఞానం మీద జ్ఞానం, చెడుపై మంచి సాధించే విజయానికి సంకేతమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో నెల్లూరు జిల్లా, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాలలో ధైర్యం, ధర్మం, నిజాయితీ, మానవత్వం ఎల్లప్పుడూ వెల్లివిరియాలన్నారు. ప్రతి ఇల్లు ఆనందం, సౌభాగ్యం, ఆరోగ్యం, ఐశ్వర్యంతో తులతూగాలని కోరారు.



## ఒక వైపు పెన్షన్లు పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మారై స్కాన్ తీయించాలని, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని న్యూరాలజీ డాక్టర్ ఫణి కి చూపించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ఇంటికి వచ్చి పింఛన్లు అందించడం పట్ల కుటుంబసభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ. నందన్, సచివాలయం అధికారులు మోసిన (వెల్ఫేర్ అసిస్టెంట్), రజిని (ఎడ్యుకేషన్) తదితరులు ఉన్నారు.

## దేశంలోనే ఏపీ నెంబర్ 1

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమమే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు పింఛన్ విషయం లో రాజీ లేకుండా ముందుకు సాగుతున్నార న్నారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు భారీ ప్రయోజనాలను కల్పించా రన్నారు. మందులపై 12 శాతంగా ఉన్న జీఎస్టీని పూర్తిగా తొలగించారని, కిరాణా సరుకుల సామగ్రిపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారన్నారు. దుస్తులు, పాదరక్షలపైనా 7 ఏడు శాతం జీఎస్టీ తగ్గిపోయిందన్నారు. హెల్త్ అండ్ లైఫ్ ఇన్సూరెన్సులపై 18 శాతంపై ఉన్న జీఎస్టీని పూర్తిగా ఉపసంహరించుకున్నారని, ట్రాక్టర్ పై రూ.70 వేలు, చిన్న కారుపైనా రూ.70 వేలు నుంచి రూ.1 లక్షకు పైగా ధర తగ్గిపోయిందన్నారు. టీవీలు, ఏసీలపైనా రూ.3 వేలు వరకు ధర తగ్గిపోయిందని, మోటారు సైకిళ్లు, స్కూటర్లపైనా 8 వేల వరకు భారం తగ్గిందని, ప్రతి కుటుంబానికి నెలకు రూ.5 వేలు నుంచి రూ.10 వేలు వరకు ఖర్చు తగ్గిన పరిస్థితిని చూస్తున్నామన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అన్ని వ్యవస్థలను అవినీతిమయం చేసిన వైసీపీ నాయకులు ఇపుడు నీతి వ్యాఖ్యాలు వల్లిస్తున్నారన్నరు. ఇళ్ల పట్టాల పంపిణీ, లేఅవుట్ల అభివృద్ధితో పాటు ఇళ్ల నిర్మాణాన్ని అవినీతి కూపంగా మార్చి పేదల సొంతింటి కల నెరవేరకుండా చేశారన్నారు. ఒక్కో వైసీపీ నాయకుడు ఐదారు ప్లాట్లకు పొజీషన్ సర్టిఫికెట్లు పొంది ఇష్టారాజ్యంగా అమ్మేసుకున్నారని, ఏ ఊరికి వెళ్లినా వైసీపీ నేతల అవినీతి లీలలు కోకొల్లలుగా బయటకు వస్తున్నాయన్నారు. చిట్టేపల్లి తిప్పలోని గ్రావెల్‌ను అక్రమంగా అమ్ముకోవడమే గాక, దానిని చదును చేసేందుకు 8 కిలోమీటర్ల నుంచి గ్రావెల్ తోలినట్టు చూసి దోపిడీకి పాల్పడ్డారన్నారు. ఇలా అడ్డగోలుగా దోపిడీకి పాల్పడిన పెద్దమనుషులు నోటికొచ్చినట్టు కారు కూతలు కూస్తున్నారన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని సర్వేపల్లి నియోజకవర్గంలో చేసిన దుర్మార్గాలు, దోపిడీపై ఒక పుస్తకం రాసినా చాలదన్నారు. నోరు అదుపులో పెట్టుకుంటే గౌరవంగా ఉంటుందని హితవు పలుకుతున్నామని, నోరు పారేసుకోవడమే పనైతే మా వాళ్లకు కూడా నోర్లున్నాయని గుర్తుంచుకోవాలన్నారు. 204 రోజులు ప్రపంచానికి కనిపించని వ్యక్తి కూడా మా గురించి మాట్లాడటమా.. హాస్యాస్పదంగా ఉందని సోమిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 53 డివిజన్‌లో 'చాయ్ విత్ జనసైనిక్స్'

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**



కష్టపడిన ప్రతి జనసేన కార్యకర్తకి ఒక గుర్తింపు కావాలని నిరంతరం తపించే జిల్లా పర్యవేక్షకులు ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ సూచనతో.. కార్పొరేషన్ పరిధిలోని 54 డివిజన్లకు సంబంధించిన జనసేన నాయకులను, కార్యకర్తలను కలిసే విధంగా సాగుతున్న ఈ కార్యక్రమం బుధవారం వెంకటేశ్వరపురం ఫ్లై ఓవర్ కింద వెంకటేశ్వరస్వామి గుడి జంక్షన్‌లో సాగింది. కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసేన 53వ డివిజన్ నాయకులు దివానం సురేష్, జిల్లా కార్యాలయం ఇన్చార్జి జమీర్, నాగరాజు, బెల్లపు సుధా మాదవ్, శ్రీపతి రాము, వెంకటేశ్వర్లు, పెంచలశర్మ, పేనేటి శ్రీకాంత్, సురేంద్ర పిల్లేల, మేకల ప్రసాద్‌యాదవ్, అంకం కిషోర్, హర్ష, గుత్తి శ్రీకాంత్, హర్ష, ప్రదీప్, కిరణ్, పవన్ కళ్యాణ్, శ్రీహరి, తరుణ్, మహమ్మద్, హర్ష, వరుణ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు.

## శ్రీవారి రథోత్సవ సేవలో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

(మొదటి పేజీ తరువాయి)



టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌తో కలిసి కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొని రథాన్ని లాగారు. ముందుగా ఉభయ దేవేరులతో మలయప్ప స్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడు గడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవింద నామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి. శ్రీహరి గరుడ ధ్వజుడై 4 గుర్రాలతో కూడిన రథంపై విహరించారు. తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా ప్రసిద్ధమైందని వేద పండితులు చెబుతారు. రథోత్సవ కార్యక్రమంలో పలువురు బోర్డు సభ్యులు, జేఈఓ వీరబ్రహ్మం, సీవీఎస్‌వో మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య రక్షణే.. పోషణ లక్ష్యం : ఐసిడిఎస్ సూపర్వైజర్




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆరోగ్య రక్షనే పోషణ మాసం లక్ష్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ టీ.తేజస్విని పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బుక్కాపురం గ్రామంలో సచివాలయంలో నిర్వహించిన స్వస్త్ నారీ శసక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులను బాలింతలను ఉద్దేశించి ఐసిడిఎస్ సూపర్వైజర్ తేజస్విని మాట్లాడుతూ.. పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. గర్భంలో శిశు ఎదుగుదల నుంచి శిశు జన్మించేంతవరకు ఆ తర్వాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే ఎంతో ఆరోగ్యంకు మేలు చేకూరుతుందన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తవు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నాయన్నారు చిన్నారులు గర్భిణీలు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందిస్తున్నామన్నారు. అయినప్పటికీ రోజువారి కూలీలుగా పనిచేసే కుటుంబాలు పోషణ విషయంలో తగినంత శ్రద్ధ చూపడం లేదన్నారు. ఇటువంటి కుటుంబాలకు పోషక మాసోత్సవాలలో పోషకాహారం అందించడమే లక్ష్యం అన్నారు. అలాగే పోషకాహార లోపంతో ఉన్న గర్భిణీలు బాలింతలను గుర్తించి పౌష్టికాహారం ఇవ్వడం జరుగుతుందన్నారు, బాలామృతం బాలమృతం ప్లస్ అందించే రక్తహీనత ఉన్న వారిని గుర్తించి వైద్యులకు చూపించి వారు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం పిల్లలకు ఆటపాటలు మాత్ర పోషణ తక్కువ బరువు ఎంతో పౌష్టికాహారం లోపం ఉన్న పిల్లల వద్దకు వెళ్లడం కిశోర బాలికలకు ఆరోగ్య సూచనలు మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలను చేపట్టారు ఈ కార్యక్రమంలో హెల్త్ డ్యూకెటర్ వెంకట సుబ్బయ్య, హెల్త్ సూపర్వైజర్ వెంకటరెడ్డి, ఎంఎల్ఎచ్పిలు విజయశ్రీ, విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు వై.పద్మ, సిహెచ్ పద్మ ప్రసన్న, మహేశ్వరి, బి. పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. సల్లదానికి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. నూతన జీఎస్టీతో వ్యవసాయ పరికరాలు, పురుగు మందులు రేట్లు తగ్గాయని, రైతన్నలకు చేయూత అవుతుందనీ మండల వ్యవసాయ అధికారి వాణి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పులిగుంట మధుమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం జీఎస్టీల తగ్గింపు ప్రజలకు ఆదా అవుతుం దన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు పెట్టుబడులు తగ్గి ఆదాయం పెరుగుతుందని అన్నారు. ఎన్నడూ లేని విధంగా జలదంకి మండలంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు. ఏ ఒక్క రైతూ నష్టపోకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జలదంకి మండలంలో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారన్నారు. రైతుల తరపున ఆయన ఎమ్మెల్యే కాకర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఈ శ్రీవాణి, ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండా రెడ్డి, నాయకులు పులిగుంట మహేందర్‌రెడ్డి, ట్రాక్టర్ యజమానులు, టీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా 'వాక్ ఫర్ బ్లడ్'




**కావలి, మేజర్‌న్యూస్ :** రక్తదానం ప్రాణాలను కాపాడడం అనే ఒక పవిత్రకార్యం అని కావలి సబ్ డివిజన్ పోలీసు అధికారి పి.శ్రీధర్ పేర్కొన్నారు. బుధవారం కావలి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదానాన్ని ప్రోత్సాహంచే పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో రక్తం కోసం నడక (వాక్ ఫర్ బ్లడ్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కావలి పట్టణంలోని స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడుతూ, భారత దేశంలో రక్తమార్పిడి చికిత్స పితగా గుర్తించబడిన డాక్టర్ జయ గోపాల్ జోలీ జన్మదినాన్ని జాతీయ రక్తదాన దినోత్సవంగా 1975వ సంవత్సరం నుండి నిర్వహించుకుంటున్నామన్నారు. రెడ్‌క్రాస్ పతకాన్ని ఊపి డీఎస్పీ శ్రీధర్ రక్తం కోసం నడక కార్యక్రమం ప్రారంభించారు. బిపి యస్ సెంటర్ నుండి ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ భవనం వరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), రోటరీ క్లబ్, టీం సేవియర్స్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం, అభయం, జన విజ్ఞాన వేదిక, వాసవి వనితా క్లబ్, పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం, శ్రీ లక్ష్మి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, సంయుక్త సేవా సంస్థ, 10ఏ ఎన్‌సీసీ నావెల్ యూనిట్, భగత్ సింగ్ ఫౌండేషన్ ప్రతినిధులు వారి సంస్థల బ్యానర్లు ప్రదర్శిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీ రెడ్ క్రాస్ భవనం చేరిన పిదప డాక్టర్ జయ గోపాల్ జోలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ ఏ.నళినిపద్మ, డాక్టర్ పామూరు శ్రీధర్, డాక్టర్ కె.మాధవరెడ్డి రక్తదాతలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు ఆరికట్ల మధుసూదనరావు, బెజవాడ ప్రసన్నకుమార్, ఓరుగంటి వెంకటేశ్వర్లు, కలికి శ్రీహరిరెడ్డి, మద్దుల నరసింహారావు, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోహర్ బాబూ డాక్టర్ సతీష్, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ హాలీమౌలాలి, రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏ రమేష్ రెడ్డి, టీం సేవియర్స్ ప్రణీత్, మాజీ సైనికుల సంక్షేమ సంఘ అధ్యక్షులు రాజారావు, జన విజ్ఞాన వేదిక తోట వెంకటేశ్వర్లు, వాసవి వనితా క్లబ్ దుగ్గిశెట్టి హేమలత, గ్రీన్ హాండ్స్ గాయత్రి, పవన్ కళ్యాణ్ ఫాన్స్ అలా శ్రీనాథ్, ఋషికేష్, సంయుక్త సేవా సంస్థ సురేంద్ర, 10ఏ నావెల్ యూనిట్ అధికారి కొండారెడ్డి, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీపై రైతులకు అవగాహన ర్యాలీ




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో బుధవారం ఉదయం వ్యవసాయ శాఖకు సంబంధించి రైతుల యొక్క వ్యవసాయ పనిముట్లు అయినటువంటి ట్రాక్టర్, ట్రాక్టర్ సంబంధిత వస్తువులు, స్ప్రింక్లర్లు సూక్ష్మ సూక్ష్మ సేద్య వస్తువులు మత్స్య శాఖకు సంబంధించిన పరికరాల పైన అలాగే ఎరువులు వీటన్నింటిపైన జిఎస్టి అనేది కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు 18శాతం నుంచి 5శాతం దాకా తగ్గించడం ద్వారా రైతులకు చాలా చాలా మేలు జరిగింది అలాగే చిన్న సన్న కారు మధ్యతరగతి రైతులకు ఇది వరం లాంటి లాంటిదని, రైతులకు ఉపయోగకరమైనటువంటి పని సామాగ్రాలపై అధిక మొత్తంలో జీఎస్టీ తగ్గడం ద్వారా ఈ యొక్క బెనిఫిట్‌ని రైతులందరికీ కూడా తెలియచేయాలని ఉద్దేశంతో కూటమి నాయకులు అవగాహన ర్యాలీ అనేది ట్రాక్టర్ల ద్వారా ర్యాలీ చేసి రైతులకి తెలియజేసే విధంగా ర్యాలీ చేయడం జరిగింది. ఇది సైదాపురం మండల కేంద్రం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, మండల నాయకులు దిలీప్ నాయుడు, సుబ్రహ్మణ్యం రాజు, నాయకులు రైతులు ఏడిఏ బి శ్రీదేవి, వ్యవసాయ అధికారి హైమావతి ఇతరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకులు చేతుల మీద పెన్షన్లు పంపిణీ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి ఒక్కరికి నాలుగు వేల రూపాయలు ప్రతి నెల ఒకటో తారీకున ఇస్తున్న సంగతి విధేయతమే, దానిలో భాగంగా అక్టోబర్ 1వ తారీఖున బుధవారం రోజు సైదాపురం పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో కూటమి ప్రభుత్వం ఆదేశాలతో సైదాపురం మండలంలో సొసైటీ ప్రెసిడెంట్, అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు బుధవారం ఉదయం 7గంటల సమయంలో పింఛను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రతి నెల ఒకటో తారీకునే పింఛను పంపిణీ చేయడం జరుగుతుందని, మహిళలు అందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, చంద్రబాబు ప్రభుత్వం ప్రజల యోగక్షేమాలు, వారి అభివృద్ధికి పాటుపడుతూ, ఒకపక్క సంక్షేమం, మరో పక్క రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి వెలకట్టలేనిదని, మనందరం ఆయనకు అండగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, మండల నాయకులు దిలీప్ నాయుడు, సుబ్రహ్మణ్యం రాజు, వరద బండి వెంకటేశ్వర్లు రెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంధపు నలుగుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం మాజీ మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి కుమార్తె గొంగటి డాక్టర్ దీప్తి వివాహ సందర్భంగా బుధవారం స్థానిక ఎస్వీ కన్వెన్షన్ హాల్లో జరిగిన గంధపు నలుగురు ఉదయగిరి మాజీ ఎమ్మెల్యేలు బొల్లినేని వెంకట రామారావు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. డాక్టర్ దీప్తి గంధపు నలుగుకు హాజరై మంగళాక్షితలతో ఆశీర్వదించారు కలకాలం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అన్ని పార్టీల నాయకులు ఉన్నారు.

# 13 వసంతాలు పూర్తి చేసుకున్న శ్రీపాద స్కూల్

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** శ్రీపాద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్‌మోపూర్‌లో శ్రీపాద స్కూలు స్థాపించి 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని 14వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ రామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. 2012వ సంవత్సరంలో మొట్టమొదట మొదలుపెట్టిన సంవత్సరంలోనె రెండు వాన్లతో ఏడవ తరగతి వరకు 270 మంది పిల్లలతో ప్రారంభించడం జరిగింది. 2013వ సంవత్సరంలో ఇంకొక వ్యాన్ కలిపి మూడు వాన్లతో 10 గ్రామాల పిల్లలను 8వ తరగతి వరకు 318 మంది పిల్లలను శ్రీపాదలో చేర్చుకొని మంచి విద్య అందించడం జరిగింది. 2014 సంవత్సరంలో దానికి దీటుగా విద్యార్థుల భవితవ్యాన్ని చక్కగా తీర్చి దిద్దుతూ గోరంత వెలుగునిచ్చేటటువంటి విద్యార్థులను కొండంత వెలుగు నిచ్చే దిశగా తయారు చేసిన ఏకైక మహావృక్షం మన శ్రీపాద ఎదగడం జరిగింది. 2015వ సంవత్సరంలో పదవ తరగతి మొట్టమొదటిగా ప్రారంభించిన సంవత్సరంలోనే 10/10 జీపీఏ సాధించి రాష్ట్రస్థాయిలోనే ప్రథమ ర్యాంకు సాధించడం జరిగింది. 2016వ సంవత్సరంలో కూడా అదే ప్రభంజనంతో పదవ తరగతి ఫలితాలలో శ్రీపాద చరిత్రను చుట్టుపక్కల గ్రామాలే కాకుండా మండల స్థాయిలో తెలిసేలా మా విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉపయోగపడింది అని అనడంలో అతిశయోక్తి లేదు. 2017వ సంవత్సరంలో ఇద్దరు విద్యార్థులకు 10/10 జీపీఏ సాధించి మారుమూల గ్రామాల నుండి నలుదిశల శ్రీపాద ఖ్యాతిని చేర్చి నెంబర్ వన్ స్కూల్‌గా ఎదగడం జరిగింది. 2018వ సంవత్సరంలో 100శాతం పాస్ పర్సంటేజ్‌తోపాటు 9.8 జిపిఎస్ సాధించి 500 మంది పిల్లలతో 4వ్యాన్లతో 12గ్రామాల పిల్లలతో శ్రీపాద అంటే చదువుకు గ్యారెంటీ అనే స్థాయిలో చెప్పుకోవడం జరిగింది. 2019వ సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు కరోనా మహమ్మారి వలన ప్రపంచం అంతట స్కూల్స్ నిర్వహణ నిలుపుదల చేయడం జరిగింది. 2020వ సంవత్సరంలో కూడా స్కూలు జరిగి 4 నెలలు అయినను కూడా పదవ తరగతి పరీక్షలు నిర్వహించలేదు కరోనా మహమ్మారి వలన చాలామంది స్కూల్స్ మూసి వేయడం జరిగింది. అయినను కూడా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడిన సంస్థ మన శ్రీపాద. 2021వ సంవత్సరంలో కొంత మంది కరస్పాండెంట్లు ఆర్థిక ఇబ్బందులు పడి చాలా స్కూల్స్ మూత పడినను కూడా మన శ్రీపాద నిలబడి పదవ తరగతి ఫలితాలలో మునుపెన్నడూ లేని విధంగా ఒక చరిత్ర సృష్టించి జిల్లా స్థాయిలోని మారుమ్రోగించడం జరిగింది. 2022వ సంవత్సరం మళ్లీ అదే ప్రభంజనంతో 10/10 జీపీఏ సాధించి రాష్ట్రస్థాయిలోనే ర్యాంకుల పరంపరను కొనసాగించే చరిత్రను తిరగరాసింది మన శ్రీపాద. 2023వ సంవత్సరంలో పదవ తరగతి ఫలితాలలో 593 మార్కులతో రాష్ట్రస్థాయిలోనే 5వ ర్యాంక్ సాధించడంతోపాటు 100శాతం ఫలితాలలో శ్రీపాద అంటే ఒక బ్రాండ్ అని నిరూపించుకోవడం జరిగింది. 2024వ సంవత్సరంలో 5వాన్లు 600 మంది పిల్లలతో 14 గ్రామాల పిల్లల చేర్చుకొని మంచి చదువుతోపాటు క్రమశిక్షణలో రాజి పడకుండా నడపబడుతున్న మన శ్రీపాదలో పదవ తరగతి ఫలితాల్లో 587 మార్కులతో అదే ప్రభంజనం సృష్టించడం జరిగింది. ఇలా గడిచిన పదేళ్లలో మన శ్రీపాద పదవ తరగతి విద్యార్థులు 10 సంవత్సరాలు పరీక్షలు నిర్వహించడం జరిగింది. అందుకుగాను నాలుగు సంవత్సరాలకు 10/10 జీపీఏ రాష్ట్రస్థాయిలోనే ప్రథమ ర్యాంకులు సాధించి, రెండు సంవత్సరాలు కరానా మహమ్మారి వలన పరీక్షలు నిర్వహించబడలేదు. మిగిలిన నాలుగు సంవత్సరాలలో 585 కన్నా ఎక్కువ మార్కులు సాధించడమే కాకుండా ప్రతి సంవత్సరం 100శాతం పాస్ పర్సంటెజ్‌తో దూసుకెళుతున్న మన శ్రీపాద. ఇప్పటివరకు శ్రీపాద స్కూల్‌లో చదివిన పూర్వవిద్యార్థుల అయినటువంటి డి.రవిరాజ్ అనే అబ్బాయి 2025 డీఎస్సీలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఉద్యోగం సాధించినారు. అంతేకాకుండా కందమూరుకు చెందిన జి.జాహ్నవి ఎంబిబిఎస్ తిరుపతి పద్మావతి మహిళ యూనివర్సిటీలో ఫ్రీ సీట్ సాధించి త్వరలో డాక్టర్‌గా మన ముందుకి వస్తున్నందుకు శ్రీపాద యాజమాన్యం చాలా గర్వపడుతుంది. అంతేకాకుండా చాలామంది సాఫ్ట్వేర్ ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానంలో ఉన్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా వారి తల్లిదండ్రులకు, ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతున్నాము. 2025వ సంవత్సరము కొత్త ఒరవడితో అనేక కొత్త యాక్టివిటీస్‌తో, వెనుకబడిన విద్యార్థులకు జీరో పీరియడ్, స్టడీ అవర్స్ నిర్వహించడంతోపాటు పదవ తరగతి విద్యార్థులను నిరంతర సాధనలో అసాధ్యాలను సుసాధ్యం చేసిన ఏకైక విద్యాసంస్థ మన శ్రీపాద. మీ బిడ్డల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తూ ఉంటామని స్కూల్ కరస్పాండెంట్ రామ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.





# స్టోన్ హౌస్ పేటలో సేవా ప్రక్షోత్సవాలు విజయవంతం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బుధవారంఉదయం 7 గంటలకు భారతీయ జనతా పార్టీ కేంద్ర,రాష్ట్ర, జిల్లా పార్టీ పిలుపుమేరకు స్టోన్ హౌస్ పేట మండలం లోని స్థానిక 9వ డివిజన్ ధర్మరాజు స్వామి గుడి ప్రాంతంలో చెత్తాచెదారాలను తీసివేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం ఆ ప్రాంతమంతా మొక్కలు నాటడం జరిగింది. ముఖ్య అతిథి బిజెపి జిల్లా లిఅధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇతర జాతీయ నాయకుల జయంతులను స్టోన్ హౌస్ పేట మండలంలో 15 రోజులపాటు వివిధ సేవా కార్యక్రమాల ద్వారా ఘనంగా నిర్వహించడం సంతోషించ దగ్గ విషయం అన్నారు. అలాగే జిల్లా పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడంలో మండలం ముందన్జలో ఉందని అభినందించారు. పై కార్యక్రమాల ద్వారా వేలాదిమంది పేద మధ్య తరగతి ప్రజలకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలు చేయడంతో పాటు పర్యావరణం హితం కోరే విధంగా స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాలను పరిశుభ్రం చేయడం. మొక్కలు నాటడం జరిగిందని అలాగే ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలను అన్ని వర్గాల ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం పై కార్యక్రమంలో స్టోన్ హౌస్ పేట బిజెపి మండల అధ్యక్షుడు కోసూరు వెంకట సుధీర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా ప్రక్షోత్సవాలు భాగంగా అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిల వరకు వివిధ కార్యక్రమాలను రూపొందించామని అందులో భాగంగా విశ్వకర్మ జయంతి, బ్లడ్ క్యాంపు, మెడికల్ క్యాంపు, దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



ఈరోజు స్వచ్ఛ నెల్లూరు తదితర కార్యక్రమాలను మండలంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. పై కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులకు కార్యకర్తలకు, అధికారులకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు గారు, బిజెపి జిల్లా కార్యదర్శి మేడేపల్లి రత్నం నాయుడు, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వి.హర్షవర్ధన్, బిజెపి సీనియర్ నాయకులు పేటేటి భాస్కర్, బాలకృష్ణమ నాయుడు, తన్నీరు సుబ్బారావు, ఎర్రమల్లి హరికృష్ణ, నీలి శెట్టి కోటేశ్వరరావు, పొట్టి శివ, స్టోన్ హౌస్ పేట మండల ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి సురేష్ బాబు, మంద రవి, వార్త వెంకటేశ్వర్లు, లెక్కాకుల నరేష్, ముని మోహన్, ఓంకారం వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెనుబర్తిలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని పెనుబర్తి గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రవీంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు రెడ్డి, రైతులు పాల్గొన్నారు. అనంతరం టాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్‌వి నాగమోహన్ మాట్లాడుతూ.. తగ్గిన జీఎస్టీ 12శాతం నుంచి 5శాతం తగ్గడం వలన రైతులకు వ్యవసాయ సంబంధిత పనిముట్లు రోటోవేటర్లు ట్రాక్టర్లు యొక్క రేట్లు బాగా తగ్గుతాయని రైతులకు ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఒక ట్రాక్టర్ మీద 50 నుంచి 60వేల రూపాయలు తగ్గుతుందని రోటవేటర్ మీద 8 నుంచి 10వేలు తగ్గుతుందని తెలియజేశారు. ఈ విధంగా జివిస్టి తగ్గడం వలన రైతులకు కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు షర్మిల, శివకుమార్, సుదీప్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు : ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గం ప్రజలందరికీ రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మాతృస్వరూపిణి, శక్తిస్వరూపిణి, సర్వ కోరికలను తీర్చే చల్లని తల్లి దుర్గాదేవి కృపతో మీరు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో రూరల్ నియోజకవర్గ ప్రజలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అలాగే విజయదశమి శుభదినం మీ జీవితాలలో విజయానికి సంకేతంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నానని తెలియజేశారు.

### ఉదయం, రాత్రి వేళల్లో..

## వాహన, ఆయుధ పూజకు శుభ సూచకం

● జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఉదయం, రాత్రి సమయాల్లో వాహన, ఆయుధ పూజ జరుపుకునే అవకాశం ఉందని చాలా శుభసూచకమని జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ అన్నారు. ఈనెల రెండవ తేదీన జరపనున్న విజయదశమి పండుగ సందర్భంగా వాహన, ఆయుధ పూజ గురించి బుధవారం ఆయన శ్రీ చక్ర గాయత్రి జ్యోతిషాలయం నుండి మేజర్ న్యూస్ తో మాట్లాడారు. ఉదయం 9.13 నిమిషాల నుండి 9.57 వరకు, 10.57 నుండి 11.57 వరకు, సాయంత్రం 4.10 నుండి5.05 నిమిషాల వరకు, రాత్రి 6.30 నిమిషాల నుండి 7.30 వరకు చేయవచ్చునని జ్యోతిష శిరోమణి ఈ సందర్భంగా తెలిపారు శ్రవణా నక్షత్రం ఉదయం 9.13నిమిషాలకు ప్రారంభమవుతుందని తెలియజేశారు. అర్జునుడు అజ్ఞాతవాసానికి వెళ్లే ముందు తన అస్త్రములను శమీ వృక్షముపై ఉంచినందువల్ల ఆ ఆయుధాలతోనే ఉత్తర గ్రో గ్రహణములో గెలిచినందున విజయదశమి రోజున శమీ పూజ విశేషంఅన్నారు. శమీ శమయతేపాపం శమీశత్రు నివారిణి, అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శినీ మూడుసార్లు పఠించాలని జ్యోతిష శిరోమణి పేర్కొన్నారు.

# సూపర్ జీఎస్టీతో రైతు జీవన ప్రమాణాలు మెరుగు

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నూతన సూపర్ జీఎస్టీతో రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడ తాయని అదేవిధంగా సాధారణ ప్రజానీకానికి ధరలు అందుబాటులో ఉంటాయని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. బుధవారం వింజమూరు పట్టణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ రైతు సోదరులతో కలిసి పాత బస్టాండ్ సెంటర్ నుండి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వరకు ట్రాక్టర్లతో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. డబల్ ఇంజన్ సర్కార్ రైతులకు వ్యవసాయ రంగంలోని వారికి సూపర్ జీఎస్టీతో ముందు పెన్నడూ లేని విధంగా ఆదా పొందే అవకాశం ఉందన్నారు ప్రస్తుతం జీఎస్టీ తగ్గు దలతో రైతుకు చేయూత కలుగునుంద న్నారు. వ్యవసాయ పరికరాలపై పెద్ద ఎత్తున జీఎస్టీ తగ్గింపులు జరిగాయి అన్నారు. వ్యవసాయ ట్రాక్టర్ల పై ఏడు శాతం ట్రాక్టర్ విడిభాగాలపై 13% డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై ఏడు శాతం వ్యవసాయ యంత్రాలపై ఏడు శాతం ఆక్వా కల్చర్ పరికరాలపై మరో 12 రకాల బయో పెస్టిసైడ్స్ పై ఏడు శాతం తగ్గించడం జరిగింద న్నారు. దాంతో కూరగాయలు పండ్ల తోటల సాగుదారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. జీఎస్టీ గతంలో 18 శాతంగా ఉండేది ప్రస్తుతం 5శాతానికి తగ్గించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి ఏడిఏఎన్ శేషగిరిరావు ఏవో ఏ.వాసు ఏఈఓ జి.మనోహర్ పిఏసిఎస్ అధ్యక్షులు తెల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మండల పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి మండలం ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్ మండల ఉపాధ్యక్షులు మంచాల శ్రీనివాసులు నాయుడుపట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి ఇతర కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# వైసీపీ ఆరోపణలను తిప్పికొట్టండి : ఎమ్మెల్యే కాకర్ల




- జీఎస్టీ తగ్గింపుతో అన్ని రంగాలు అభివృద్ధి
- సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వైసిపి అసత్యపు ఆరోపణలను గ్రామస్థాయి నుండి మండలం, నియోజకవర్గ స్థాయి నాయకులు తిప్పి కొట్టాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 122 మంది బాధితులకు సుమారు ఒక్క కోటి ఒక్క లక్ష 75వేల రూపాయల చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వాగ తిస్తూ ప్రజలపై ఎలాంటి భారం పడకుండా నేరుగా ప్రజలకే లబ్ధిచేకూరే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. డబల్ ఇంజన్ ప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారు లకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపుతో వాహనాలు, వ్యవసాయ పరికరాలు, ఎలక్ట్రికల్ వస్తువులు, నిత్యవసర ధరలు, సుమారు 13శాతం తగ్గినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రానికి నష్టం చేకూరుతున్నప్పటికీ, ప్రజలకు మేలు జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రోజుకి సుమారు 8కోట్ల రూపాయలు దీని ద్వారా ప్రభుత్వానికి నష్టమ న్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మంచి నిర్ణయం తీసుకున్నా రన్నారు. దీనిని కూటమి నేతలందరూ ప్రజల్లో నికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. అనుభవం ఉన్న ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశారని ఆ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కిందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో సుమారు ఆరు లక్షల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఎంతో మేలు చేకూరుతుందన్నారు. తల్లికి వందనం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలకు నేరుగా 13వేలు జమ చేయడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను 3వేల నుండి 4వేలు, వికలాం గులకు 6వేలు, డయాలసిస్ పేషెంట్లకు 15వేలు రూపాయలు పెంచి ప్రతినెల ఒకటో తేదీ అందజే యడం జరుగుతుందన్నారు. భూ టైటిల్ యాక్టు ను రద్దుచేసి రైతులకు ఎంతో మేలు చేశార న్నారు. మహిళలకు ఉచితంగా ఏడాదికిమూడు సిలిండర్లు అందజేస్తున్నామని తెలిపారు. అన్న దాత సుఖీభవ ద్వారా రైతన్నల ఖాతాలకు సంవత్సరానికి 20వేలు అందజేయడం జరుగు తుందన్నారు. అందులో మొదటి విడత 7వేల రూపాయలు అందించడం జరిగిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, అమరావతి, పోలవరం నిర్మాణాలను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రమిస్తున్నారని తెలిపారు. ఆ బాటలో మనమం దరం కూడా పయనించాలని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోనికి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# నల్లగొండ్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దసరా వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో నీలగిరి పర్వతంపై వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో గురువారం దసరా మహోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ పాలకమండలి చైర్పర్సన్ లెక్కల కాంత రెడ్డి తెలిపారు. ఉదయాన్నే 9 గంటలకుశమీవృక్ష పూజ 10 గంటలకు స్వామి వారి గ్రామోత్సవం సాయంత్రం శ్రీ గృహ మల్లేశ్వర స్వామి వారి సన్నిధిలో త్రియంబికా అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవ నిర్వహించబడుతుందని తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలకు అమ్మవారి పసుపు కుంకుమ రవిక అందజేస్తారని తెలిపారు. మధ్యాహ్నం గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి కృపకు పాత్రులు కాగలరని ఆమె కోరారు.

## అర్హులైన పేదలందరికీ పెన్షన్లు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు 26వ డివిజన్ కార్పొరేటర్ బూడిద పురుషోత్తం యాదవ్ తెలిపారు. బుధవారం 26 డివిజన్‌లోని డ్రైవర్స్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 26/1వ వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ జబ్బార్‌తో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచన మేరకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## పనులు శరవేగంగా పూర్తి చేయండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక మైపాడు గేటు జాఫర్ సాహెబ్ కెనాల్ ప్రాంతంలో జరుగుతున్న స్మార్ట్ స్ట్రీట్ బజార్ ప్రాజెక్ట్ చివరి దశపు నిర్మాణ పనులను బుధవారం పర్యవేక్షించారు. ఫినిషింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేసి, స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా, రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శు భాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా దసరా పండగ నిర్వహించుకుంటారని మంత్రి నారాయణ తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండగ జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి నారాయణ, సతీమణి రమాదేవి చెప్పారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి సందర్భంగా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికీ విజయాలు లభించాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు.

## ఐలాండ్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండాలి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక మూలాపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను అధికారులతో కలిసి బుధవారం పర్యవేక్షించారు. పాఠశాలలో అభివృద్ధి పనులను నిర్దేశించిన సమయంలోపు నాణ్యతతో పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం కూడలిలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం ఐలాండ్ ప్రాంతాన్ని కమిషనర్ సందర్శించి, ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని, ఐలాండ్ చుట్టుపక్కల ఆక్రమణలు గురికాకుండా, రోడ్డు వెంబడి ఎలాంటి దుకాణాలను ఏర్పాటు చేయకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## సెలూన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక భాష్యం స్కూలు ఎదురుగా ఉన్న సెలూన్ షాపును బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. సెలూన్ షాపు దినదినం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, సెలూన్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని బుధవారం శ్రీనివాస కళ్యాణమనకు నందు వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రత్తమ ఫౌండేషన్ అధ్యక్షులు విశ్రాంతి లెక్చరర్ సామాజిక సేవా తత్పరులు ఎంబీఎన్ ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల గౌరవ అధ్యక్షులు ఎస్.కె భాషా ఆత్మీయంగా పాల్గొని ప్రసాద్ రావుని ఘనంగా సన్మానించే అభినందనలు తెలిపారు. అనంతరం ఎస్కే బాషా మాట్లాడుతూ.. గతంలో ఉద్యోగ బాధ్యతలు క్రమశిక్షణ అంకితభావంతో నిర్వహించి, అందరి మన్ననలు పొందారని ఉద్యోగ విరమణ తర్వాత వారి స్వర్గీయ రత్తమ్మ పేరుమీద ఫౌండేషన్ స్థాపించి పాఠశాలలు కళాశాల విద్యార్థులలో సృజనాత్మక శక్తిని జిజ్ఞాసను పెంపొందించుకొనుటకు విద్యుత్తు వివేకం వస్తుందని, సౌభాగ్యం ఎక్కడ విద్య విరాజులుతుందో అక్కడ అభివృద్ధి విస్తరిస్తుందని అనే నినాదంతో, ఎన్నో ప్రతిభ పాటల పోటీలు నిర్వహించి ఆర్థిక భారం ఉన్న సేవా దృక్పథం తో పాల్గొన్న వారికి తగిన పరిశోధకం తోష్కాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీకోసం సేవా సంస్థ దిలీప్ కుమార్ సంయుక్త సేవ సంస్థ జి.సురేంద్ర, టీవీఎస్ ట్రస్ట్ తోట వెంకటేశ్వర్లు, జాగో షేక్ జమీర్, షేక్ రఫీ అహ్మద్, విజయ్ కిరణ్ కుమార్, మాలకొండరెడ్డి, రామచంద్రయ్య, ఎన్.రమేష్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో పూర్ణాహుతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానము నందు శరన్నవరాత్రి మహోత్సవముల సందర్భంగా బుధవారం సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి శ్రీ మహిషాసురమర్ధిని అలంకారం చేయుట జరిగింది. శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంకు ఉభయకర్తలుగా ఆనం గోపాల క్రిష్ణారెడ్డి, అమ్మణమ్మ హైదరాబాద్ వారు వ్యవహరించారు. అనంతరం సంపుటీకరణ చండీహోమం జరిగినది. చండీ హోమం ఉభయకర్తలుగా నంబూరు సుబ్బా నాయుడు, రాజమ్మ, సరితమ్మ వ్యవహరించారు. శ్రీ సుందరేశ్వం స్వామి ఆలయం నందు శ్రీ లలితా కుంకుమార్చన / మహన్యాసంకు ఉభయకర్తలుగా కోవూరు జనార్ధన్ రెడ్డి - లక్ష్మి రావమ్మ, చిల్లకూరు వేణుగోపాల్‌రెడ్డి, వెంకట శేషమ్మ వ్యవహరించారు. సాయంత్రం ప్రత్యేక పుష్పాలంకారమునకు ఉభయకర్తలుగా గుత్తా రామ్మోహన రావు, సరిత వ్యవహరించారు. విశేష సంఖ్యలో భక్తులు ప్రదక్షిణలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. మహర్నవమి సందర్భంగా ఉదయం పూర్ణాహుతి, రాత్రి సువాసినీ పూజ అనంతరం కలశ ఉద్వాసన జరిగాయి. భక్తుల కొరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ సహాయ కమీషనరు, కార్య నిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఏలూరు శిరీష మిగిలిన సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. నేడు విజయదశమి సందర్భంగా రాత్రి 9 గంటలకు శ్రీ అమ్మవారి నగరోత్సవం అత్యంత వైభవంగా జరుగునని సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు.

# ఆర్థికంగా ఎదిగే అవకాశాన్ని అందిపుచ్చుకోండి

## మత్స్యకారులతో సమావేశంలో ఎమ్మెల్యే కావ్య



**బోగోలు, మేజర్‌న్యూస్ :** సబ్సిడీతో వచ్చే బోట్లను మత్స్యకారులు తీసుకుని ఆర్థికంగా ఎదిగే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులతో జరిగిన సమావేశంలో రాష్ట్ర మత్స్య, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, రాష్ట్ర ఫిషరీస్ సెక్రటరీ రాంశంకర్ నాయక్‌ల తో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సముద్రాన్ని నమ్ముకొని రోజూ ప్రాణాలు పణంగా పెట్టి జీవనం సాగిస్తున్న మత్స్యకార సోదరుల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లే మత్స్యకారులకు కూడా అదే విధంగా ప్రయోజనం వచ్చేలా ముఖ్యమంత్రిని ఒప్పించి, కేంద్రానికి ప్రతిపాదనలు పంపించడానికి కృషి చేస్తామన్నారు. మీరు లైసెన్సులు సక్రమంగా పొందితే ప్రభుత్వ పథకాలన్నీ మీకు అందుతాయన్నారు. సంఘాలుగా ఏర్పడి ముందుకు వస్తే సబ్సిడీలు, రుణ సౌకర్యాలు సులభంగా లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే ఆధునిక సాంకేతికతతో వచ్చిన ఈ హార్బర్లలో చిన్న జెట్టీలు ఏర్పాటు చేసి మత్స్యకారులు వలసలు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే ఉపాధి పొందే అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించడంలో నేను ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. మీ కష్టాలను మీ పిల్లలు ఎదుర్కోకుండా చేయడమే మా సంకల్పమని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ, వ్యవసాయ శాఖ, మెరైన్ అధికారులు, స్థానిక ప్రజా పతినిధులు, మత్స్యకారులు, మత్స్యకార కాపులు పాల్గొన్నారు.



# హౌసింగ్ ఏఈని సస్పెండ్ చేయడం దుర్మార్గం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** అవినీతికి సంబంధం లేని నిజాయితీపరుడు హౌసింగ్ ఎఈ రామకృష్ణను సస్పెండ్ చేయడం దుర్మార్గం.. దారుణం.. అన్యాయమని బీజేపీ నేత మిడతల రమేష్ ఒక ప్రకటనలో ఖండించారు. నెల్లూరు లే అవుట్ లో అక్రమాలపై 10 పర్యాయలు ఫిర్యాదు చేశాము. ఎవ్వరైతే అవినీతి అక్రమాలు. చేశారో వారి మీద చర్యాలు తీసుకోము అని తెల్చే స్తున్నారు. అక్రమాలు అవినీతి ఆరోపణలు లేని వ్యక్తి పై చర్యలు తీసుకొని రాష్ట్రంలోనే స్కాం ఎలా చేయలో నేర్పిన వ్యక్తిని వదిలేయడం సహించలేని ఇంకొక తప్పు. రామకృష్ణ లాంటి అమ్మయుకులపై చర్యలు తీసుకునంత మాత్రాన పోరాటం ఆపేది లేదు. నిజాయితీ పరుడైనా రామకృష్ణ సస్పెన్షన్‌కు నిరసన చెప్పడతామని రమేష్ తెలిపారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : డాక్టర్ మధు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు కృపాక టాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రముఖ గ్యాస్ట్రో వైద్య నిపుణులు, మధు గ్యాస్ట్రో హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ మధు బుధ వారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముందుగా జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ.. నగరంలోని విజయ మహల్ గేట్ సమీపంలో ఉన్నటువంటి తమ హాస్పిటల్‌లో ప్రజలందరి ఆదరాభిమానాలతో 13-10-25 తేదీన మధు గ్యాస్ట్రో హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవం శుభ సందర్భంగా ఓపి, లివర్, షుగర్, కిడ్నీ, గుండె పరీక్షలు సుమారు 5200 విలువచేసే ఓపి ఎఫ్బిఎస్/పీపీబీఎస్, లిపిడ్ ప్రొఫైల్, లివర్ పై ఫ్రైబ్రోస్కాన్, ఎల్ ఎఫ్‌టి, ఎస్సార్ క్రైటీని, ఈసీజీ, అన్ని కూడా ఉచితంగా నిర్వహిస్తు న్నామని ప్రజలందరూ ఈ అవకాశాన్న సద్వినియోగం చేసుకోవాలని ప్రజల ఆదరాభిమానాలు ఎప్పుడు తమకు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఈ సందర్భంగా డాక్టర్ మధు తెలియజేశారు.

# గాంధీజీ సిద్ధాంతాలపై అవగాహన పెంచుకోవాలి

▸ సామాజికవేత్త మాలకొండ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో విద్యార్థులు యువత గాంధీజీ సిద్ధాంతాలపై అవగాహన పెంచుకొని సామాజిక స్పృహతో జీవితంలో ఎదగాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.మాల కొండరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం పల్లిపాడు గ్రామంలోని పినాకిని సత్యాగ్రహ ఆశ్రమం (దక్షిణ భారతదేశ సబర్మతి ఆశ్రమం)ను సందర్శించిన మాలకొండరెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత వ్యసనాలకు దూరంగా దేశభక్తిని పెంపొందించుకొని దేశ ప్రగతికి తోడ్పడాలని కోరారు. ముఖ్యంగా అహింసా మార్గం ద్వారా నైతిక విలువల ద్వారా జీవన విధానాన్ని నిర్మించుకోవాలని కోరారు. అవినీతి రహిత మద్యరహిత గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించడానికి పౌర సమాజం నిరంతరం ప్రజలను మేల్కొల్పుతూ కృషి చేయాలని కోరారు. దేశ స్వతంత్రం కోసం జీవితాంతం విచ్చేసి ప్రాణత్యాగం చేసిన మహాత్మా గాంధీ సిద్ధాంతాలపై కళాశాలలో పాఠశాలలో నిరంతరం అవగాహన కల్పించి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు నిరంతరం కృషి చేయాలని కోరారు.

## గురు విదుషీ చిత్రాఅరవింద్

# బృందంచే భరత నాట్య ప్రదర్శన

▸ నేడు నెల్లూరు త్యాగరాజ స్వామి మందిరంలో

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ప్రముఖ భరత నాట్య కళాకారిణి గురు విదుషీ చిత్రా అరవింద్‌చే విజయ నృత్యాంజలి అనే భరత నాట్య ప్రదర్శన నెల్లూరులో నిర్వహిస్తున్నట్లు నారాయణ తీర్థ తరంగిణి నిర్వాహకులు పేర్కొన్నారు. 2వ తేదీ గురువారం నాడు వేదాయపాలెం 5వ లైన్ రైల్వే స్టేషన్ దగ్గర గల శ్రీ త్యాగ రాజ స్వామి మందిరంలో సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభం అవుతుందని వారు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఈ భరత నాట్య ప్రదర్శనకు దర్శకత్వం, కొరియోగ్రఫీ ప్రముఖ కొరియోగ్రాఫర్ గురు విదుషీ చిత్రా అరవింద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దివంగత గుండ్లపల్లి సూర్య నారాయణచే ప్రారంభించబడిన నారాయణ తీర్థ తరంగిణి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో సాంస్కృతిక అభిలాషులు భరత నాట్య అభిమానులు హాజరై జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

# జీఎస్టీ తగ్గింపుపై ట్రాక్టర్లతో అవగాహనా ర్యాలీ



**సంగం, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ పరికరాల జీఎస్టీ తగ్గింపుపై ట్రాక్టర్లతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. జీఎస్టీ తగ్గింపు పై రైతులకు అవగాహన కల తహసీల్దార్ సోమ్లా నాయక్, మండల వ్యవసాయాదికారి శశిధర్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓలు కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులరెడ్డి, టీడీపీ నాయకులు కర్నాటి రవీంద్రారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

### అన్ని వర్గాల సంతోషం.. అన్ని ప్రాంతాల అభివృద్ధి

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

## జిఎస్‌టి తగ్గింపు అందరికీ లాభదాయకం - మంత్రి 'ఆనం'



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంతోషం, అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని, కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి శ్లాబ్‌ను 5 నుండి 2 శాతం కు తగ్గించినందున అన్ని వర్గాలకు అత్యంత లాభదాయకమని, పేద, మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరులోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో తొలుత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. ఆర్డీవో భూమిరెడ్డి పావని ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారుల సమీక్షాసమావేశంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అతిథిగా పాల్గొని శాఖల వారీగా ఆయా శాఖల కార్యకలాపాలను గురించి సమీక్షించారు. అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, శ్రద్ధ చూపాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం మంత్రి రామనారాయణరెడ్డి సభలో ప్రసంగించారు. జిఎస్టీ తగ్గింపు ద్వారా ప్రతి కుటుంబానికి దాదాపు 15 వేల రూపాయల ఆదాయం అన్నారు. ధరలు తగ్గడంతో కొనుగోళ్ళు పెరిగినందున వ్యాపారులకు కూడా లాభదాయకమని ఆయన పేర్కొన్నారు. జిఎస్‌టి తగ్గింపును అందరం స్వాగతిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తమ నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మెగాడిఎస్‌సి నిర్వహించి నియామకపత్రాలను కూడా అందజేశారని, అందులోభాగంగా ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన 113 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారని, వారిని అభినందిస్తున్నానని, త్వరలో సన్మానిస్తామని ప్రకటించారు. తమ ప్రభుత్వం క్రమం తప్పకుండా 1వతేదీ నాడే వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, వ్యాధిగ్రస్థులకు పెన్షన్లు పంపిణీ చేస్తుందని ఆయన పేర్కొంటూ కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో ముమ్మరంగా పాల్గొనాలని సూచించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు రాష్ట్రంలో 63 లక్షల 8 వేల 377 మందికి అందిస్తున్నామని, ఆత్మకూరు నియోజకవర్గంలో 37,113 మందికి 16 కోట్ల 20 లక్షల 68 వేల రూపాయలు ఇస్తున్నామని ఆయన వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా తొలి మలి విడతల్లో 21.91కోట్ల రూపాయలతో 367 సిమెంటు రోడ్లను గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని, 3వ విడతగా 185రోడ్లకు 10.65కోట్ల రూపాయలు మంజూరయ్యాయని రామనారాయణరెడ్డి వెల్లడించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా 2.5 లక్షల రూపాయల పూర్తి సబ్సిడీతో ఆత్మకూరు పట్టణానికి 251 మందికి గృహాలు మంజూరయ్యాయని, స్వంత స్థలం కలిగిన ఇంకా ఎవరైనా అర్హులున్నా మంజూరు చేస్తామని ఆనం పేర్కొన్నారు. నియోజకవర్గంలో 7 పంచాయతీ భవనాలకు 35లక్షల రూపాయల వంతున 2.45 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని ఆయన వివరించారు. జల జీవన్ మిషన్ పథకం ద్వారా 175 గ్రామాలకు 51.40 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని, ఆత్మకూరు మండలంకు 16.95 కోట్లు, అనంతసాగరం మండలానికి 9.93 కోట్లు, ఏఎస్‌పేట మండలానికి 5.13 కోట్లు, చేజర్ల మండలానికి 5.25 కోట్లు, మర్రిపాడు మండలానికి 7.75 కోట్లు, సంగం మండలానికి 6.35 కోట్లు మంజూరు చేయించామని మంత్రి వివరించారు. రైతుల ధాన్యంను కొనుగోలు చేసేందుకు 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆనం పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఆత్మకూరు నియోజకవర్గంలో 34227 మందికి 17.11 కోట్ల రూపాయలు చెల్లించామని, మహిళలకు 3 సిలిండర్ల వంతున 18335 మందికి ఒక్కో సిలిండరుకు 800 రూపాయల వంతున చెల్లించామని, తల్లికివందనం పథకం ద్వారా 27124 మందికి 35 కోట్ల 26 లక్షల 12 వేల రూపాయలు జమ చేశామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండగా కొందరు గత పదేళ్ళలో ఏంచేశామో చెప్పకుండా ఇటీవల ఏదో విమర్శలు చేవారని, వాటికి సమాధానం చెప్పే తీరికతమకులేదని పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే మేకపాటి, వైసిపి నాయకులనుద్దేశించి మంత్రి ఆనం వ్యాఖ్యానించారు.

కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకుడు తాళ్ళూరు గిరినాయుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మెన్ సేర్దార్, మార్కెట్‌కమిటీ చైర్మెన్ ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, వైస్‌చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, కార్యదర్శి తోడేటి వెంకటయ్య, ఆత్మకూరు మండల టిడిపి అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, సీనియర్ టిడిపి నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డి, భీమవరం, సంగం సొసైటి అధ్యక్షులు యర్రమల్ల చిన్నారెడ్డి, గుండ్లపల్లి శ్రీనివాసయాదవ్, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ అబ్బూరు రమేష్‌నాయుడు, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, పొడమేకల పెంచలయ్య యాదవ్, టిడిపి నాయకులు యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, మద్దినేని నారాయణ, దాసరి మధుసూధనరావు, దాసరి బాలకృష్ణ, చిట్టమూరు వెంకటేవ్వర్లురెడ్డి, తోటసుబ్బారావు, తహశిల్దారు పి.పద్మజాకుమారి, అనంతసాగరం ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్, ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత, అనంతసాగరం సిడిపివో ఎం.పద్మావతి, సూపర్‌వైజర్లు జి.కస్తూరి, రమాదేవి, పలువురు వివిద శాఖల అధికారులు, పలువురు టిడిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు నియామక పత్రాలందించిన మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు, అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సమాయకుల పోస్టులకు ఎంపికైన వారికి నియామకపత్రాలను మంగళవారం రాత్రి రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఐసిడిఎస్ సిడిపివోలు పి.సునీలత, ఎం.పద్మావతిల ఆధ్వర్యంలో ముగ్గురు అంగన్‌వాడీ కార్యకర్తలుగా ఎంపికైనవారికి, 18మంది సహాయకులుగా ఎంపికైన వారికి మంత్రి చేఊతులమీదుగా నియామకపత్రాలను పంపిణీ చేసిన మంత్రి ఆనం అందరూ సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఒకటిన్నర నెలక్రితం ఖాళీలభర్తీకి సిడిపివోలు నోటిఫికేషన్ జారీచేసి అర్హులనుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించగా ఆర్డీవో భూమిరెడ్డి పావని ఆధ్వర్యంలో ఇంటర్వ్యులు నిర్వహించి అర్హులైనవారిని ఎంపికచేయగా వారికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకుడు తాళ్ళూరు గిరినాయుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ సేర్దార్, మార్కెట్‌కమిటీ చైర్మెన్ ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, వైస్‌చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు మండల టిడిపి అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, సీనియర్ టిడిపి నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డి, భీమవరం, సంగం సొసైటి అధ్యక్షులు యర్రమల్ల చిన్నారెడ్డి, గుండ్లపల్లి శ్రీనివాసయాదవ్, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ అబ్బూరు రమేష్‌నాయుడు, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, టిడిపి నాయకులు యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, మద్దినేని నారాయణ, దాసరి మధుసూధనరావు, దాసరి బాలకృష్ణ, ఐసిడిఎస్ సిడిపివోలు పి.సునీలత, ఎం.పద్మావతి,సూపర్‌వైజర్లు జి.కస్తూరి, రమాదేవి, పలువురు వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిఎస్‌టి తగ్గింపుపై రైతులకు అవగాహన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని మండల రెవిన్యూకార్యాలయ ఆవరణలో బుధవారం మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో రైతులకు జిఎస్‌టి తగ్గింపు గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ట్రాక్టర్లతో ర్యాలీ కూడా నిర్వహించారు. వ్యసాయరంగంకు సంబంధించిన ట్రాక్టర్లు, విడిభాగాలు, హార్వెస్టర్లు, డ్రిప్, స్రింక్లర్లు, డ్రోన్లపై జిఎస్‌టి తగ్గింపువలన ధరలు తగ్గే విషయాన్ని గురించి కిషోర్‌బాబు వివరించారు. అతిధిగా పాల్గొన్న తహశిల్దారు పి.పద్మజాకుమారి ప్రసంగిస్తూ ప్రభుత్వం జిఎస్‌టిని 5నుండి2శాతంకు తగ్గించినందున వలన అనేక వస్తువులపై ధరలు తగ్గాయని, రైతులకు సంబంధించిన వ్యవసాయసంబంద పరికరాలు తదితరాలపై కూడా గణనీయంగా ధరలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలు, రైతులకు ధరలు వెసులుబాటుగా ఉండాలన్న లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యోచించి జిఎస్‌టిని తగ్గించార న్నారు. కార్యక్రమంలో ఉద్యానాధికారి సి.హెచ్.రాజశేఖర్, ఎంపీఈఓలు వి.రేణుక, షేక్ ఖాదర్‌నవాజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధిని అలంకారంలో శ్రీఅన్నపూర్ణాదేవి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా 10వ రోజైన బుధవారం కోలాహలంగా వైభవంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, శ్రీలలిత మహాచండీ హెూమములు అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు మహిషాసురమర్ధిని అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. శివకుమార్‌శర్మ (శివయ్యస్వామి) ఆధ్వర్యంలో అమ్మవారికి పీఠార్చన పూర్వక సామూహిక లలితాసహస్రనామ కుంకుమార్చనను అత్యంత వైభవంగా నిర్వహించారు.భక్తులు అధికంగా పాల్గొనగా మహిళా భక్తులు మరింతగా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు మేళ్ళచెరువు సంతోష్‌కుమార్‌స్వామి అమ్మవారికి పూజలు నిర్వహించగా అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబానికి గృహం మంజూరు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వంచే పి4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబంగా ఎంపికైన ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లికి చెందిన కత్తి జ్ఞానమ్మకు ప్రభుత్వం పక్కాగృహం మంజూరు చేసింది. ఈమేరకు బుధవారం హౌసింగ్ జిల్లా పి.డి టి.వేణు గోపాల్, ఈఈ ఎంవి.మోహన్‌రావు, డీఈ కె.రవికుమార్, ఏఈ శరత్‌చంద్రలు స్థలపరిశీలనగావించారు. పేదలుగా ఉన్నవారిని గుర్తించి బంగారు కుటుంబంగా, దాతలను గుర్తించి మార్గదర్శకులుగా ప్రభుత్వం నిర్ణయించి దాతలు పేదకుటుంబాలను దత్తత తీసుకొని వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలన్నదే ప్రభుత్వ పి4లక్ష్యం. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు 3 నెలల క్రితం ఆత్మకూరులో పర్యటించిన సందర్భంగా చెర్లోయడవల్లికి చెందిన జ్ఞానమ్మ కుటుంబాన్ని బంగారు కుటుంబంగా గుర్తించగా మార్గదర్శకుడుగా ఎంపికైన దాత నాగేశ్వరరావు ఆ కుటుంబాన్ని దత్తత తీసుకొని స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని ఆధ్వర్యంలో నాగేశ్వరరావు ఆ కుటుంబం మేకలు కొనుగోలు చేసి జీవనోపాధి పొందేలా రూ.లక్ష అందించారు. ఆ కుటుంబానికి ఇల్లు లేకపోగా స్థలం కేటాయించి ఇంటిని మంజూరుకు ప్రతిపాదిస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు. ఆ ప్రతిపాదన మేరకు హౌసింగ్ జిల్లా పిడి వేణుగోపాల్ ప్రత్యేకశ్రద్ధ తీసుకొని గృహాన్ని మంజూరు చేశారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రసాద్, బంగారుకుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రత ప్రజలందరి బాధ్యత : కర్తం ప్రతాప్ రెడ్డి





**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత పాటించాలని 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాపరెడ్డి ప్రజలను కోరారు. బుధవారం ఆయన డివిజన్‌లో అన్ని ప్రాంతాల్లో పర్యటించి పరిశుభ్రతపై ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు ఒకరోజు ఒక వీధి పరిశుభ్రంలో 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాపరెడ్డి కిన్నెర అపార్ట్మెంట్ వీధి, ద్వారకామాయి నగర్ మెయిన్ రోడ్డు బుధవారం కర్తం దగ్గరుండి వీధులను శుభ్రం చేయించారు. రోడ్డుకి ఇరువైపులా గడ్డిని చెక్కించడం పెద్ద కాలువలు ఆయిల్ బాల్స్ వదలడం, బ్లీచింగ్ చల్లించడం, దోమల నివారణకు పవర్ స్ప్రే ద్వారా దోమల మందు చల్లించారు. ఫాగింగ్ చేయించడం, కాలువలో పూడికలు అడుగుభాగం వరకు తీయించడం, రోబో ద్వారా కాలవల్లో తీసిన మట్టిని ట్రాక్టర్‌లోకి ఎత్తించడం తదనంతరం పార్కులో జరుగుతున్నటువంటి పనులను పరిశీలించడం, ఎండు టు ఎండ్ రోడ్డు పనులను పరిశీలించి తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కర్తం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. 1918 ఓట్ల మెజార్టీతో గెలిపించిన 14వ డివిజన్ ప్రజల రుణం తీర్చుకోవడానికి నిత్యం ప్రజా సేవలో ఉంటాననీ అన్నారు. గతంలో కూడా మన 14 డివిజన్లో పరిసరాల పరిశుభ్రత కోసం వీధుల్లో చెత్త వేస్తుంటే తులసి మొక్కలు పెట్టడం ద్వారా ఆ చెత్త వేయడాన్ని నివారించడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని అప్పటి కమిషనర్ సూర్యతేజ కూడా అభినందించారన్నారు. ఈ తులస మొక్కలు పెట్టడాన్ని అన్ని డివిజన్లో కూడా పెట్టమని ఆదేశించారన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే దోమల నివారణకు పరిష్కార మార్గమని కర్తం స్పష్టం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దీని వల్ల కలిగే లాభాలను అందరూ గ్రహించి స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని రోడ్లపై చెత్త వేయరాదని నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కర్తం సూచించారు. అలాగే ఇంటి పరిసరాల్లో ప్లాస్టిక్ డబ్బాలు పాత టైర్లు వాడి పారేసిన కొబ్బరి బోండాలు లేకుండా చూసుకోవాలని ఇంటి పై కప్పుపై అనవసర వస్తువులు ఉంచడం వల్ల దోమలు యాపిస్తాయని, నిల్వ నీటిలోనే దోమలు గుడ్లు పెట్టి లార్వా ద్వారా డెంగీ మలేరియా వంటి ప్రాణాంతకరమైన వ్యాధులకు కారణమవుతాం కాబట్టి మన పరిసరాలని శుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. అలాగే 14వ డివిజన్‌లో అన్ని విధుల్లో చెట్లు నాటే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించడం జరిగిందని కర్తం అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సెక్రటరీ వర్షితారాణి మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- నగరంలోని పలు ఆలయాలు సందర్శన
- పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి నారాయణ సతీమణి రమాదేవి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** దుర్గాదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నెల్లూరులో వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నెల్లూరు నగరంలోని పణతులవారి వీధిలో ఉన్నటువంటి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంతోపాటు మూలపేటలో వెలసి ఉన్న ఇరుకళల పరమేశ్వరి ఆలయం, శివాలయం, రాజేంద్రనగర్లో వెలసి ఉన్న మహాలక్ష్మి అమ్మవారి ఆలయన్ని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి బుధవారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ మర్యాదలతో రమాదేవికి సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు అనంతరం రమాదేవి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించరూ. ఈ సందర్భంగా రమాదేవి మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలందరిపై ఆ అమ్మవారి కరుణ కటాక్షాలు ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో, సంతోషంగా ఉండాలని' ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నేతలతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిషాసురమర్దిని అవతారంలో జగన్మాత









**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహర్నవమి సందర్భంగా నెల్లూరు ఆలయాలలో అమ్మవార్లు మహిషాసురమర్దిని అవతారంలో దర్శనమిచ్చారు. నవరాత్రుల తొమ్మిదో రోజున, ఈ సంవత్సరం పదవ రోజు చెడుపై మంచి విజయాన్ని చాటేందుకు అమ్మవారు మహిషాసురుడిని సంహరించిన ఘట్టాన్ని ఇది సూచిస్తుంది. నెల్లూరులోని పలు ఆలయాలలో అమ్మవారు మహిషాసురమర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు. దుశ్శక్తులపై పోరాడే ధైర్యాన్ని, విజయస్ఫూర్తిని కల్పించే ఈ అవతారం భక్తులకు ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది. శక్తి స్వరూపిణి అయిన దుర్గాదేవి, దేవతలను, మానవాళిని భయభ్రాంతులకు గురిచేస్తున్న దుష్ట మహిషాసురుడిని సంహరించడానికి అవతరించింది. మహిషాసురుడు దేవతలందరినీ ఓడించి, తన అంతులేని శక్తితో భూమిని, స్వర్గాన్ని పీడిస్తూ అరాచకం సృష్టించాడు. అప్పుడు బ్రహ్మ, విష్ణు, శివ సహా దేవతలందరి తేజస్సుతో దుర్గాదేవి అవతరించింది. సింహవాహిని అయిన ఆమె, అనేక ఆయుధాలతో మహిషాసురుడిపై యుద్ధం చేసి అతడిని సంహరించింది. ఈ విజయం చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీక. నవరాత్రులలో, ముఖ్యంగా మహర్నవమి రోజున అమ్మవారిని మహిషాసురమర్దినిగా దర్శించుకోవడం వల్ల భక్తులలో దుశ్శక్తులపై పోరాడే ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని నమ్మకం.

## గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయండి

- రాష్ట్ర కార్యదర్శి పెర్నిటి కోటేశ్వర్ రెడ్డి



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** జిల్లాలో గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి,సర్వేపల్లి,ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు పెర్నేటి కోటేశ్వర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక డైకాస్ రోడ్డులోని మేకపాటి విక్రంరెడ్డి అతిథి గృహంలో జరిగిన మండలస్థాయి కమిటీ నాయకులతో పేర్నిటి సమావేశమయ్యారు. ఆత్మకూరు ఇన్‌చార్జ్ మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనల మేరకు జరిగిన ఈ సమావేశంలో పేర్నిటి కోటేశ్వర్ రెడ్డి నియోజకవర్గములోని మండల స్థాయి కమిటీ నాయకులతో సమావేశమయ్యారు. గ్రామస్థాయి నుండి పార్టీ అనుబంధ సంస్థల కమిటీలు నవంబర్ 10వ తేదీ లోపు పూర్తి చేయాలని కోరారు. గ్రామ మండల మున్సిపల్ జిల్లా స్థాయి కమిటీలు అన్నింటిని పూర్తి చేయాలని కోరారు. గ్రామస్థాయి నుండి నియోజకవర్గ జిల్లా స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో విజయ పరంపరను కొనసాగించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆత్మకూరు మున్సిపాలిటీ అధ్యక్షులు మరి నియోజకవర్గ, అన్ని మండలాల పార్టీ కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ మహిషాసుర మర్దినిగా శ్రీ కామాక్షితాయి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం నందు శ్రీదేవి శరన్నవరాత్రులు సందర్భంగా పదవ రోజు బుధవారం శ్రీ కామాక్షితాయి అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పుణ్యాహవాచనం, కలశ పూజలు, రాత్రి సామూహిక కుంకుమార్చన, మహా నవావరణ పూజ నిర్వహించారు. శ్రీదేవి శరన్నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట నృత్య ప్రదర్శన, విద్యుత్ దీపాలంకరణ భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తుల సౌకర్యార్థం దర్శన క్యూలైన్లు, త్రాగునీరు, అన్నప్రసాద వితరణ, శానిటేషన్, ఉచిత వైద్య శిబిరంను సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షించారు.

## మహిశాశురా వర్దినిగా అమ్మవార్లు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగాతొమ్మిదవ రోజుమహిశాశురా వర్దినిగా ఆలయాల్లో అమ్మవార్లు లను విశేషఅలంకరణలలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా సంతాన లక్ష్మి ఆలయంలో అమ్మవారు, పార్వతి పరమేశ్వర ఆలయంలో అమ్మవారిని దుర్గ దేవిగా, భక్తులకు దర్శనం ఇచ్చారు. వేకువ జాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కాయ కర్పూర నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్యంపై కమిషనర్ తనిఖీలు

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మైపాడు గేటు ప్రాంతంలోని జల పుష్ప భవన్ ఫిష్ మార్కెట్ ప్రాంగణాన్ని బుధవారం తనిఖీ చేశారు. మార్కెట్లో ఏర్పాటు చేస్తున్న నూతన మౌలిక వసతులను కమిషనర్ పరిశీలించి, నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈఈ అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమం తప్పకుండా పింఛన్ అందిస్తున్న కూటమి ప్రభుత్వం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి నెలమొదటి రోజునే వృద్ధులు, వికలాంగులు, కళాకారులు,వితంతువులు, దీర్ఘకాలవ్యాధిగ్రస్థులు తదితరులందరికీ వారి ఇళ్ళవద్దకే సచివాలయ సిబ్బంది వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేస్తుందని, తాము పాల్గొంటున్నామని తమ కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి, పెన్షనర్లపట్ల ఉన్న అభిమానం, ఆదరణకు నిలువెత్తు సాక్ష్యమని, 1వతేదీ సెలవుదినమైతే ముందురోజే పంపిణీ చేస్తున్నామని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రాత:కాలంనుండే ఆయన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ సిబ్బందితోపాటు ఆయన ఇంటింటికెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలో 200రూపాయల పెన్షన్‌ను 2వేలరూపాయలకు పెంచారని, గత ప్రభుత్వం ఐదేళ్ళపాటు 250వంతున 3వేల రూపాయలకు పెంచగా చంద్రబాబు నాయుడు పదవిచేపట్టగానే నాలుగువేలకు పెంచడంతోపాటు మూడునెలల అరియర్స్‌ను కూడా కలిపి ఇళ్ళవద్దనే పంపిణీ చేయించారని పేర్కొన్నారు. నెల మొదటి రోజు సెలవుదినమైతే ముందురోజే పెన్షన్ పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. అన్నివర్గాల సంక్షేమం, అన్నిప్రాంతాల అభివృద్ధితోపాటు అందరికీ ప్రతినెలా 1వతేదీనాడే పెన్షన్‌లను పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయానుసారం, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో తామంతా పెన్షనర్ల ఇళ్లవద్ద పెన్షన్



పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నామని పేర్కొన్నారు. పట్టణంలోని వాడవాడలా పెన్షన్ల పంపిణీలో మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, మహబూబ్‌బాషా, పొడమేకల పెంచలయ్యయాదవ్, టిడిపి నాయకులు కొప్పోలు చిన్నపురెడ్డి, దాసరి మధుసూధనరావు, దాసరి బాలకృష్ణ, కాపా వెంకటసుబ్బయ్య, నాగులూరు చిన్నబ్బయ్య, గుర్నాధం శ్రీనయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. మున్సిపాలిటీలో 530మందికి 23లక్షలరూపాయల పెన్షన్లు పంపిణీ చేవామని కమీషనర్ గంగాప్రసాద్ తెలిపారు. కాగా ఆత్మకూరు మండలంలోని అన్నిగ్రామాల్లో, మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను అడ్డుకున్న అధికారులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 18వవార్డు పరిధిలో బుధవారం ఇద్దరు బాలికలు, ఇద్దరు బాలురకు వివాహాలు చేయాలని ఇరువురి తల్లిదండ్రులు నిర్ణయించగా వారు మైనర్లని, బాల్యవివాహాలు చేయనున్నారన్న సమాచారంతో అధికారయంత్రాంగం కదిలి ఎట్టకేలకు వివాహాలను నిలిపివేశారు. 13, 15సంవత్సరాల వయసు కలిగిన అక్కాచెల్లెళ్ళకు అదే ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకులతో వివాహం చేసేలా నిర్ణయించారన్న సమాచారంతో స్థానిక ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత వెంటనే స్పందించారు. హుటాహుటిన తమ సూపర్‌వైజర్ జి.కస్తూరిని వారి ఇళ్ళవద్దకు పంపారు. ఈలోగా సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ షేక్ జిలానీకూడా అక్కడకు చేరుకోగా సమాచారమిచ్చిన స్వచ్ఛంద సంస్థప్రతినిధి కూడా అక్కడకు చేరుకున్నారు. రేష్మా,వంశీలకు, పుష్ప,ప్రదీప్‌లకు వివాహం చేసేలా బుధవారం రాత్రి వివాహం జరిగేలా ఇరువురి తల్లిదండ్రులు ఏర్పాట్లు గావించారు. ఆ బాలికలు 13,15సంవత్సరాల వయసుగలవారేనని ఆధార్‌కార్డుల ఆధారంగా నిర్ధారించుకున్న అధికారులు ఈవివాహాలు చట్టరీత్యానేరమని, నిలిపివేయాలని సూచించారు. వివాహం నిలుపుదలచేస్తున్నందుకు బాలికల తల్లి మనస్థాపం చెందిన అఘాయిత్యానికి కూడా పాల్పడే యత్నం చేయగా అధికారులు అడ్డుకొని ఈవివాహం చట్టరీత్యా వీలుకాదని సర్దిచెప్పారు. అయితే ఒక్క అమ్మాయి, అబ్బాయికి మాత్రమే వివాహమని తెలిపారు. ఏదేమైనా ఈవివాహం జరగడానికి వీలులేదని అధికారులు తల్లిదండ్రులకు నచ్చచెప్పగా అందుకు వారు సమ్మతించారు. వివాహాన్ని సిడిపివో సునీలత ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ కస్తూరి, ఎస్ఐ జిలానిలు నిలిపివేవారు. అయితే వారు రహస్యంగా వివాహం జరుపుతారేమోనని అమ్మాయిలను తమశాఖ ఆధ్వర్యంలో రక్షణగృహానికి తరలించాలని సునీలత యత్నిస్తుండగా వారు తిరస్కరించసాగారు. కాగా వివాహం జరుగకుండేలా ఇటు ఐసిడిఎస్ అధికారులు, అటు పోలీసులు నిఘా ఉంచారు.

## 13వ డివిజన్‌లో పెన్షన్లు పంపిణీ చేసిన కమిషనర్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక 13వ డివిజన్ బలిజ పాలెం ప్రాంతంలో ఎన్టీఆర్



సామాజిక భరోసా పెన్షన్లను బుధవారం పంపిణీ చేశారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో వార్డు సచివాలయ కార్యదర్శులు లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి పెన్షన్లను 100 శాతం పంపిణీ చేయాలని కమిషనర్ ఆదేశించారు.

## మహిషాసుర వర్ధిని అలంకారంలో కామాక్షమ్మ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజున అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని శ్రీ కామాక్షి సమేత దేవాలయంలో బుధవారం అశ్వీజ శుద్ధ విద్య కామాక్షమ్మ అమ్మవారు మహిషాసురవర్ధిని గాఅలంకారంలో దర్శనమిచ్చినట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ



కామాక్షి సమేత అమ్మవారు కు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ 94 శాతం పూర్తి : ఎంపీడీఓ

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలంలోని 25 గ్రామాలలో 94 శాతం పూర్తి చేసినట్లు ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. బుధవారం మినగల్లు గ్రామంలోని పెన్షన్ పంపిణీ ఎంపీడీవో పరిశీలించారు. మండలంలో మొత్తం 6071 పెన్షన్లు గాను,5760 పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రానివారికి మూడో తేదీ సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తారని తెలిపారు.

## సర్పంచ్ బుట్టి భారతమ్మ అనారోగ్యంతో మృతి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం కామిరెడ్డిపాడు గ్రామ సర్పంచ్ బుట్టి భారతమ్మ అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొందుతూ తెల్లవారుజామున మృతి చెందారు. గ్రామ సర్పంచిగా మూడుసార్లు పోటీ చేసి గెలుపొందిన ఏకైక మహిళ బుట్టి భారతమ్మ. దసరా అంటే గుర్తొచ్చేది మండలంలో బుట్టి భారతమ్మ. ఆమె మృతి పట్ల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## లింగంగుంటలో శరన్నవ రాత్రి ఉత్సవాలు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అనంతసాగర మండలం లింగంగుంట గ్రామంలోని చింతాలమ్మ, అంకాలమ్మ దేవస్థానంలో బుధవారం తొమ్మిదవరోజున



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉభయ కర్తలగా మెట్టుకూరు భాస్కర్ రెడ్డి దంపతులు,మెట్టుకూరు పద్మనాభరెడ్డి దంపతులు, మెట్టుకూరు వెంకట కృష్ణారెడ్డి దంపతులు వ్యవహరించారు. చింతాలమ్మ, అంకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## మల్లికార్జున్ రెడ్డి భయపడకు..

## అన్ని విధాలా ఆదుకుంటాం : విజయభాస్కర్ రెడ్డి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మంచానికే పరిమితమైన టిడిపి నేత మల్లికార్జున్ రెడ్డిని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నారాయణ ఆదేశాల మేరకు బుధవారం టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పరామర్శించారు. మల్లికార్జున్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మల్లికార్జున్‌రెడ్డి భయపడకు అన్ని విధాల అదుకుంటామని, ధైర్యంగా ఉండాలని విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రామకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ప్రసాద్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవల్లో మాలేపాటి దంపతులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా వింజమూరులోని ప్రసన్నరెడ్డి నగర్ నందు వేంచేసియున్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే అమ్మవారి శరన్నవరాత్రులులో భాగంగా బుధవారం అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. నేతాజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గురజాల గోపి ఉభయం పురస్కరించుకొని మా ఆయన ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య పద్మజ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపించారు .ఆలయ అర్చకులు అల్లూరి శివప్రసాద్ శర్మ చైతన్య దంపతులను ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. అనంతరం పూజా కార్యక్రమాలను జరిపించారు దేవస్థాన కమిటీ చైర్మన్ కర్రకల మాలకొండ రెడ్డి ఆలయ నిర్వహక కమిటీ సభ్యులు చేబ్రోలు వసంత కుమార్ వారికి సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అమ్మవారి భక్త బృందం ఉన్నారు.

## హాలో అన్నా
## నేను మీ కోటంరెడ్డిని..

### వినూత్నంగా శ్రీధర్ రెడ్డి ఆహ్వానం

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** 'హలో అన్నా, నేను మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని. ఈ నెల 3న ఉదయం 10 గంటలకు మన రామలింగాపురం రైల్వే బ్రిడ్జి రోడ్డు ప్రారంభం. కోటీ అరవై లక్షల రూపాయలు వ్యయంతో కల్వర్టు, రోడ్డు పని పూర్తయింది. ఈ ప్రారంభ కార్యక్రమంలో మీకిదే మా ఆహ్వానం అన్నా.. తప్పకుండా రండన్నా..



**ఇట్లు.. మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి వినూత్నంగా వాయిస్ మెసేజ్‌తో ఆహ్వానం పలకడంతో రూరల్‌లోని తెలుగుదేశం జనసేన బీజేపీ కార్యకర్తలు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అనేక సందర్భాల్లో కోటంరెడ్డి ఈ రకంగానే ఆహ్వానం పలికారని తన సొంత గొంతుతో ఇలా ఆహ్వానించడం సంతోషంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు.